మాతృభాషకు పట్టం కడదాం


పలమనేరు మండలంలో..


చౌడేపల్లెలో సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, టీచర్లు


కుప్పం రూరల్ : చందం ఉన్నత పాఠశాలలో..

తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో ఘనంగా నిర్వహించారు.

పలమనేరు: గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషపై పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతోపాటు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మాతృభాషకు పట్టం కట్టాలని టీచర్లు అన్నారు. ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ఎంఈవోలు లీలారాణి, బాలసుందరం, పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.


పలమనేరు : పిల్లలకు నీతిపద్యాలను నేర్పుతున్న దృశ్యం



పలమనేరు : మాట్లాడుతున్న తులసీనాథం నాయుడు

● తెలుగుభాషను కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు పిలుపునిచ్చారు. కళామందిరంలో గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. వ్యవహార భాషకు గిడుగు చేసిన సేవలను స్మరించారు.గొబ్బిళ్లకోటూరు అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు తెలుగు నీతి పద్యాలను నేర్పించారు. పుష్ప, శివశంకర్‌రెడ్డి, నరేంద్ర, సీతారామయ్య, యోగామాస్టర్ నందగోపాల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పద్య పఠనం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గొర్రెలదొడ్డి స్కూలులో తెలుగు టీచర్‌ను సహోపాధ్యాయులు సత్కరించారు.

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం బాబు రెడ్డి వారి సేవలను స్మరించారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అలాగే మదర్ థెరిసా పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రిన్సిపల్ డేవిడ్ బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ రవీంద్ర బాబు, టీచర్లు పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లె: కడపనత్తం పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈఓ సాయిలీల


గంగవరం : గొర్రెలదొడ్డి స్కూలులో..


వి.కోట మండలంలో..



పెద్దపంజాణి మండలంలో..

బైరెడ్డిపల్లె: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కడపనత్తం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగును వాడుక భాషలోకి తీసుకొచ్చిన మహనీయుడని గిడుగు రామ్మూర్తి అని కీర్తించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

వి.కోట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరశురాం ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకట్టుకున్నారు. తెలుగు తల్లి, శ్రీకృష్ణదేవరాయులు, నన్నయ్య, తిక్కన, ఎర్రన, అన్నమయ్య తదితర కవులు, సంకీర్తనాకారులను స్మరించారు. తెలుగు భాషపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలోనూ ఇవే వేడుకలు నిర్వహించారు.

కుప్పం నియోజకవర్గం


శాంతిపురంలో..

కుప్పం రూరల్: జగత్ విఖ్యాత దివంగత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని చందం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కొండ నాయుడు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వ్యాయామోపాధ్యాయుడు లోకనాథం, తెలుగు ఉపాధ్యాయులు మహేష్, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిపురం: పరమహంస యోగానంద పాఠశాలలో విద్యార్థులకు తెలుగు సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఆజాద్ హుసేన్ మాట్లాడారు. పాఠశాల జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, తెలుగు ఉపాధ్యాయులు ప్రతాప్, చలపతి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గం


పుంగనూరు జెడ్పీ హైస్కూల్‌లో..


పుంగనూరు డిగ్రీ కళాశాలలో..


సదుం: విద్యార్థులకు బహుమతుల పంపిణీ

పుంగనూరు: ప్రతి ఒక్కరూ మాతృభాష తెలుగులో మాట్లాడాలని విశ్రాంత తెలుగు పండితులు వెంకటపతి కోరారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ నసీబ్‌జాన్, శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో హెచ్‌ఎం రుద్రాణి, రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో డైరెక్టర్ చంద్ర మోహన్‌రెడ్డి, జ్ఞానాంబిక హైస్కూల్‌లో డైరెక్టర్లు యల్లమ్మ, వాసు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మా తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థినులు ఆకట్టుకున్నారు. గ్రంథాలయంలో వెంకటపతి మాట్లాడారు. వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, న్యాయవాది పిఎస్ఎస్.ప్రకాష్, విశ్రాంత ఉద్యోగులు గంగులమ్మ, సతీష్‌కుమార్‌రాజు, రామలింగప్ప, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం నాగరాజరెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, పరుగు పందెం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పీడీ రామచంద్ర, టీచర్లు పాల్గొన్నారు.

సదుం: తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం సుబ్రమణ్యం ఉపాధ్యాయులు నీరజ, రాధ, సుధాకర, ప్రభావతి పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మంగళంపేట హైస్కూల్లో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఎంఈఓ సిద్ధరామయ్య మాట్లాడారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ తాతయ్య, హెచ్‌ఎం ఫజురుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలోని పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఎంఈఓ ఇందిర మాట్లాడారు. అలాగే, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇవే వేడుకలు నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసులు, రొంపిచెర్ల బాలికల, పెద్దమల్లెల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, రెడ్డిశేఖర్ రాజు, సీఆర్‌పీలు రాజేంద్ర, కిరణ్, అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రొంపిచెర్ల : పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో..

క్లుప్తంగా

సీఎం సహాయనిధి పంపిణీ


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: కుప్పం పట్టణం సంపంగి నగర్‌లో లివర్ వ్యాధితో బాధపడుతున్న వీరభద్రకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.10 లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్సీ భరత్ తన కార్యాలయంలో బాధితునికి అందజేశారు. కాలేయ మార్పిడికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో బాధితుడు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైంది.

డిజిటల్ తరగతులు ప్రారంభం


కల్లూరు హైస్కూల్లో ప్రారంభించిన డిజిటల్ తరగతులు

పులిచెర్ల(కల్లూరు): డిజిటల్ తరగతులతో విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా విద్యా బోధన చేయవచ్చని కల్లూరు హైస్కూల్ హెచ్‌ఎం శ్రీవాణి అన్నారు. మంగళవారం కల్లూరు హైస్కూల్లో డిజిటల్ తరగతులను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఈ విధానం వలన విద్యార్థులు త్వరితగతిన పాఠ్యాంశాలను అర్థం చేసుకోగలుగుతారని, అంతేకాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులో 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ పాఠాలను సైదుల్లా బోధించారు. ఉపాధ్యాయులు వెంకట సిద్దులు, రాజేంద్ర, వేణుగోపాల్ రెడ్డి, స్నేహమాలిని, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్పెషలాఫీసర్ విస్తృత పర్యటన


తీర్థంలో జగనన్న గృహ నిర్మాణ పనులపై ఆరా తీస్తున్న జిల్లా స్పెషలాఫీసర్

బైరెడ్డిపల్లె: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం జిల్లా స్పెషలాఫీసర్ వీరపాండియన్ విస్తృతంగా పర్యటించారు. గంగినాయనపల్లెలోని రైతుభరోసా కేంద్రం, ఆల్లపల్లెలోని భూ రీ-సర్వే పనులు, తీర్థంలో జగనన్న లేఅవుట్‌లో నిర్మాణ పనులు, దేవదొడ్డిలో అంగన్‌వాడీ కేంద్రం, కడపనత్తం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు, బైరెడ్డిపల్లెలో చౌకదుకాణం, సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. జగనన్న గృహ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశించారు. నాడు-నేడు పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, ఎంఈఓ సాయిలీల, హౌసింగ్ ఏఈ స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా మధుసూదన్‌రెడ్డి


మధుసూదన్‌రెడ్డి

గంగవరం: ఎంపీడీఓగా మధుసూదన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బంగారుపాళ్యం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ గుడుపల్లె మండలానికి బదిలీపై వెళ్లారు.

హుండీల ఆదాయం లెక్కింపు

పలమనేరు: పట్టణంలోని రెండు ఆలయాల్లో హుండీలఆదాయాన్ని మంగళవారం మదనపల్లె డివిజన్ దేవదాయశాఖ అధికారి కిరణ్ పర్యవేక్షణలో లెక్కించారు. 2నెలలకు సంబంధించి స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయానికి రూ.2.31లక్షలు, సత్యగంగమ్మ ఆలయానికి రూ.1.04లక్షల హుండీ ఆదాయం లభించిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయాల ఈఓలు, సిబ్బంది, ఆలయ ధర్మకర్తలు, సభ్యులు, అర్చకులు, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

ఉర్దూ స్కూల్‌కు నూతన భవనం నిర్మిస్తాం


ఉర్దూ స్కూల్ స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్

పుంగనూరు: స్థానిక మేలుపట్లలోని ఉర్దూ స్కూల్‌కు నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసి, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నివేదిక పంపనున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. మంగళవారం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో కలసి మేలుపట్ల ఉర్దూ స్కూల్‌ను పరిశీలించి, ముస్లింలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ, మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ మహేష్, ఏఈ కృష్ణకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు జావీద్, హుదా అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లేరులో జ్వరాల విజృంభణ

- ఒకరి పరిస్థితి ఆందోళనకరం
- పుంగనూరు ప్రైవేటు ఆస్పత్రిలో ఎనిమిది మంది చేరిక


పుంగనూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర పీడితులు

చౌడేపల్లె: మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయతీ బిల్లేరు గ్రామంలో విషజ్వరాలు విజృంభించాయి. సమాచారమిచ్చినా వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పట్టించుకోకపోవడంతో బాధితులు పుంగనూరు, తిరుపతి ప్రాంతాలకు వైద్యం కోసం పరుగులు తీస్తున్నారు. జి.రమేష్(32) పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. అలాగే శివకుమార్(25), సి.చంద్రమ్మ(46), ప్రశాంత్ (30), యువ(4), యోగేంద్ర(4), రాధిక (13)మోతీషాచారి(12), హరిత(35) పుంగనూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. గ్రామంలోని తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకును నెలల తరబడి శుభ్రపరచకపోవడంతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారులైనా స్పందించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జ్వరాలపై అప్రమత్తం


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శివప్రతాప్

సోమల: జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమల పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రతాప్ కోరారు. మంగళవారం మండలంలోని నంజంపేటలో ఉచిత వైద్య శిబిరం, జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి వైద్యాధికారి మాట్లాడారు. ఎవరైనా జ్వర లక్షణాలతో బాధపడుతున్న పక్షంలో ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ అమరనాథ్, ఎంఎల్‌హెచ్‌పీ రేణుక, ఏఎన్‌ఎం శారద, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో పాడి ఆవు మృతి

చౌడేపల్లె: కరెంటు షాక్‌కు గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం పెద్ద కంపల్లె వద్ద చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన పి.దేవేంద్ర తమ పాడి ఆవును మేత కోసం గ్రామ సమీపంలోని పొలాల్లోకి తోలుకెళ్లాడు. అక్కడ ఆవు మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఫీజుల తీగలు తగిలాయి. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. రూ.80వేల పాడి ఆవు మృతితో జీవనాధారం కోల్పోయామని బాధితుడు బోరున విలపించాడు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

సదుం: మండలంలోని తాటిగుంటపాలెం పంచాయతీ చింతలవారిపల్లెలో తాగునాటి సరఫరా బోరుకు ఏర్పాటు చేసిన 16 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు ధ్వంసం చేసి, అందులోని రాగివైరును చోరీ చేశారు. మంగళవారం ఉదయం ఇది వెలుగులోకి వచ్చింది.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: మండలంలోని కృష్ణాపురం పంచాయతీ సచివాలయ పరిధిలో రూ.20 లక్షలు జీజీఎంపీ నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో సీసీ రోడ్ల నిర్మాణానికి వెంకటేపల్లెలో మంగళవారం ఎంపీపీ యువరాజు భూమిపూజ చేశారు. గ్రామస్తుల వినతిపై స్పందించి రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలను తొలగించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు భూపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబు, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ హరికృష్ణ, కన్వీనర్ పెద్దప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన


మాట్లాడుతున్న న్యాయవాది భాస్కర్

పలమనేరు: పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం పారాలీగల్ బృందం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించింది. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌లతోపాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక న్యాయవాది భాస్కర్, ఏపీపీ రంజిత్, ఎంఈఓ లీలారాణి, హెచ్‌ఎం లత తదితరులు మాట్లాడారు.

సమస్యలు పరిష్కరిస్తా


రాజుపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ

రామకుప్పం: మండలంలో రాజుపేట పంచాయతీలోని సమస్యలను పరిష్కరిస్తానని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన స్థానిక నేతలతో కలసి రాజుపేటలో పర్యటించారు. స్థానికులు నివేదించిన దారి సమస్య, రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఫోన్‌లో తహసీల్దార్ మురళిని కోరారు. అలాగే, కరెంట్ షాక్‌తో రెండ్రోజుల క్రితం మరణించిన వైఎస్సార్ సీపీ కార్యకర్త రామప్ప కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ నీలమ్మ, పార్టీ మండల కో-కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు మురుగ, బోర్‌వెల్ చెంగారెడ్డి, నారాయణస్వామి, కిషన్‌రెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు

కుప్పం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందేలా దృష్టి సారించాలని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్షించారు. సెప్టెంబర్ 1 నుంచి 25 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 13 రోజులు నిర్వహించనున్న నేపథ్యంలో తమకు సంక్షేమ పథకాలు అందలేదనే ఫిర్యాదు ప్రజల నుంచి రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, కమిషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా 'ఉపాధి'


మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగ పడేలా పనులు చేయాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. మండలంలో 2022 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఉపాధిలో చేసిన 2,650 పనులను సామాజిక తనిఖీ బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. దీనికి సంబంధించి బహిరంగ సభలో నివేదిక వెల్లడించింది. ఉపాధి పనులకు మొత్తం రూ.12.38 కోట్లు వ్యయం చేశారని, పనులన్నీ పారదర్శకంగా చేశారని అధికారులను ఎంపీపీ అభినందించారు. డ్వామా పీడీ గంగాభవాని, విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజశేఖర్, ఏపీడీ శ్రీనివాసులు, నాదమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, ఏపీఓ షౌకత్ అలీ, ఈసీ కృష్ణ పాల్గొన్నారు.

లోకేష్, చంద్రబాబుపై ఫిర్యాదు

రామకుప్పం: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్, అచ్చెన్నాయుడు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యకు కారణమవుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేష్, కో-కన్వీనర్ లక్ష్మీపతి రామకుప్పం పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు. యువగళం పాదయాత్రలో లోకేష్ రెచ్చగొట్టే ప్రసంగాల వలనే పుంగనూరు, అంగళ్లలో చంద్రబాబు డైరెక్షన్‌లో తెలుగు తమ్ముళ్లు పోలీసులపై దాడి చేశారన్నారు.

రికార్డు మెజార్టీ సాధనే లక్ష్యం

- గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు దిశా నిర్దేశం
- సీఎం కల్పించిన జీవిత బీమాపై అవగాహన



సదుం : సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి, పక్కన జింకా చలపతి తదితరులు

సదుం/పులిచెర్ల(కల్లూరు)/రొంపిచెర్ల: పుంగనూరు నియోజకవర్గంలో రాబోవు ఎన్నికలలో వైఎస్సార్ సీపీ రికార్డు మెజార్టీ సాధనే లక్ష్యంగా సమష్టి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి పిలుపునిచ్చారు. మంగళవారం సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండల కేంద్రాలలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడు తూ, ప్రభుత్వం ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుస్తున్నా ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందని, దీనిని తిప్పికొట్టేలా ప్రతి ఇంటినీ సందర్శించి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. గృహ సారథులు, కన్వీనర్లు ప్రభుత్వం-ప్రజలకు నడుమ వారధులుగా పనిచేస్తూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చాటిచెప్పాలన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గృహ సారథులకు రూ.10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. సమావేశంలో ఎంపీపీలు సురేంద్రనాథరెడ్డి, చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, ఎల్ల ప్ప, ఈశ్వరయ్య, జెడ్పీటీసీలు రెడ్డీశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, మండల గృహ సారథుల కన్వీనర్ కరీముల్లా, ఎంపీటీసీ రహీమాబీ, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ప్రకాష్‌రెడ్డి, మధు, పార్టీ నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్,సూర్య నారాయణరెడ్డి, శ్రీనాథనాయుడు, ప్రకాష్‌రెడ్డి, బాలాజి, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, ముర్వత్‌బాషా, నాదముని రెడ్డి, నాగరాజ ప్రసాద్, పోకలచంద్ర, రెడ్డి అహమ్మద్, షుకూర్, దామోదర్, అమాస మోహన్, నాగేశ్వరరావు, రెడ్డెప్పరెడ్డి, ధనుంజయరెడ్డి, శివారెడ్డి, ప్రభాకర, భీష్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సచివాలయ కన్వీనర్ల సమావేశం

పుంగనూరు: గ్రామ, పట్టణ సచివాలయాల కన్వీనర్ల సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి

సదుం: మండలాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశారని, మరిన్ని కొనసాగుతున్నాయని వారు చెప్పారు. డాక్టర్ గిరీష మాట్లాడుతూ, టైఫాయిడ్ జ్వరాలు అధికమవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో స్వచ్ఛమైన నీటి సరఫరా చేసేలా చూడాలన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడారు. మండలానికి 28 నూతన ఆలయాలు మంజూరు అయ్యాయని, మరో 40 వాటికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. సమావేశానికి పలువురు అధికారులు, సభ్యులు గైర్హాజరవడంపై ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు మండిపడ్డారు. వైస్ ఎంపీపీలు ధనుంజయరెడ్డి, అమరావతి, ఎంపీడీఓ వరప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం



గంగవరం: మండలంలోని టీటీడీ అనుబంధ కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో మంగళవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీకోనేటిరాయస్వామిని విశేషంగా అలంకరించి, భక్తజన సందడి నడుమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం అనంతరం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.